## క్లుప్తంగా

### కొందుర్గు డిప్యూటీ తహసీల్దార్‌గా రాకేశ్



కొందుర్గు: మండల డిప్యూటీ తహసీల్దార్‌గా రాకేశ్ బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న డీటీ కృష్ణయ్య మూడునెలల క్రితం సస్పెన్షన్ అయ్యారు. ఆయన స్థానంలో చేవెళ్ల డీటీగా పనిచేసే రాకేశ్ బదిలీపై వచ్చి గురువారం విధుల్లో చేరారు.

### పంటనష్టం వివరాల సేకరణ



వెంకమ్మగూడలో పత్తి పంటను పరిశీలిస్తున్న అధికారి వాణి

నందిగామ: గత మూడు, నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు దెబ్బతిన్న పంటల వివరాలను స్థానిక వ్యవసాయశాఖ అధికారులు నమోదు చేసుకుంటున్నారు. మండల వ్యవసాయాధికారి వాణి గురువారం చేగూరు, వెంకమ్మగూడ తదితర గ్రామాల్లో పర్యటించి పంట నష్టం వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మండలంలో నందిగామ, మామిడిపల్లి క్లస్టర్లలో ఏఈఓల ఆధ్వర్యంలో క్షేత్రస్థాయిలో పంటలను పరిశీలించి నష్టపోయిన పంటల వివరాలను నమోదు చేసుకుంటున్నారని, అదేవిధంగా వర్షాలకు దెబ్బతిన్న పంటలను ఏ విధంగా కాపాడుకోవాలో రైతులకు సూచనలు, సలహాలు ఇస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో ఏఈఓ రవికుమార్, చేగూరు పీఏసీఎస్ చైర్మన్ గొర్లపల్లి అశోక్, వెంకమ్మగూడ రైతులు దేవప్ప తదితరులు పాల్గొన్నారు.

### ఉత్సవాలను పకడ్బందీగా నిర్వహించాలి



ఫత్తేపూర్ వద్ద నిమజ్జనం జరిగే ప్రాంతాన్ని పరిశీలిస్తున్న అధికారులు

శంకర్‌పల్లి: వినాయక చవితి ఉత్సవాలను పకడ్బందీగా నిర్వహించాలని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ అన్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు గురువారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ అధ్యక్షతన కో-ఆర్డినేషన్ కమిటీ సభ్యులు సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎక్కడ అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. అందరూ సమష్టిగా పనిచేసి, వినాయక ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. అనంతరం ఇరిగేషన్ ఏఈ రాధిక, కమిషనర్ శ్రీనివాస్ నిమజ్జనం జరిగే ప్రాంతాన్ని పరిశీలించి, సిబ్బందికి పలు సూచనలు చేశారు. సమావేశంలో ఆర్‌అండ్‌బీ డీఈ రమేశ్, మండల వైద్యాధికారి రేవతి, విద్యుత్‌శాఖ ఏఈ ప్రదీప్, ఎస్సై సుందరయ్య పాల్గొన్నారు.

### గురుకుల కళాశాల ప్రిన్సిపాల్‌గా డాక్టర్ కె.విజయ

మొయినాబాద్‌రూరల్: తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల వికారాబాద్ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌గా డాక్టర్ కె.విజయ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా గురువారం ఆమె మాట్లాడుతూ.. తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల వికారాబాద్‌మహిళా డిగ్రీ కళాశాలలో 2024-25 సంవత్సరానికి గాను బీఎస్సీ ఫిజికల్ సైన్స్, ఎంఎస్సీ, ఎంపీసీ లైఫ్ సైన్స్, బీజెడ్‌జీ, ఎంజెడ్‌సీ, బీకాం(బీఏ, సీఏ) కోర్సుల్లో మిగిలిన సీట్లకుగాను సెప్టెంబర్ 5 నుంచి 7వ తేదీవరకు స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందుకు 2023-24లో ఇంటర్ పాసై ఆసక్తి కలిగిన ఎస్సీ, ఎస్టీ, బీసీ-ఈ మహిళా విద్యార్థులు దోస్త్ రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకొని అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తో పాటు రెండు సెట్ల జిరాక్స్‌లు, ఐదు పాస్‌ఫొటోలతో మండలంలోని తోల్‌కట్ట సమీపంలో గల ఎస్‌వీ ఇంజినీరింగ్ కళాశాలలో కొనసాగుతున్న వికారాబాద్ మహిళా డిగ్రీ కళాశాలలో సంప్రదించాలని కోరారు. మరిన్ని వివరాలకు 7702802023లో సంప్రదించాలని కోరారు.

### అర్హులకు డబుల్ ఇళ్లు కేటాయించాలి

శంకర్‌పల్లి: శంకర్‌పల్లి శివారులో నిర్మించి, మున్సిపాలిటీకి కేటాయించిన డబుల్ బెడ్రూం ఇళ్లను అర్హులకే కేటాయించాలని ప్రస్తుత మాజీ ఎంపీపీ ధర్మన్నగారి గోవర్ధన్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మున్సిపాలిటీకి కేటాయించిన సుమారు 150 డబుల్ బెడ్రూం ఇళ్లను ఇష్టారీతిన కాకుండా నిజమైన అర్హులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. నాయకులు అర్హులకు కాకుండా తమకు నచ్చిన వ్యక్తులకు కేటాయిస్తే మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా చేపడుతామని ఈ సందర్భంగా హెచ్చరించారు.

# ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనది



షాద్‌నగర్: రాధాకృష్ణన్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే, నాయకులు



మొయినాబాద్‌లో విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ఉపాధ్యాయులు

**పాఠశాలల్లో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం**

షాద్‌నగర్: ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్రాంత ఉపాధ్యాయులను ఎమ్మెల్యే ఘనంగా శాలువాలతో సన్మానించారు. అనంతరం గురువులకు ఎమ్మెల్యే పాదాభినందం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

**కళాశాల అభివృద్ధిలో భాగస్వాములు కావాలి**

పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సూచించారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల అభివృద్ధికి ఎమ్మెల్యే శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా నిర్వహించిన తొలి సమావేశంలో రూ.25లక్షల విరాళాలను దాతలు ప్రకటించారు. కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి, శ్యాంసుందర్‌రెడ్డి, తాండ్ర కాశీనాథ్‌రెడ్డి, వెంకట్రామిరెడ్డి, విశాల, శ్రీకాంత్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, కొంకళ్ళ చెన్నయ్య, బాల్‌రాజ్‌గౌడ్, రఘు, పురుషోత్తంరెడ్డి, అగీరు రవికుమార్‌గుప్తా పాల్గొన్నారు.

**ఉపాధ్యాయుల పాత్ర కీలకం**

మొయినాబాద్‌రూరల్: విద్యార్థికి దశ, దిశను చూపించే గురువు పాత్ర సమాజంలో అత్యున్నతమైనదని ఎస్‌టీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు యూ.పోచయ్య, హెచ్‌ఎం లక్ష్మారెడ్డిలు పేర్కొన్నారు. గురువారం ఎన్కెపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. సన్మానంలో హెచ్‌ఎం లక్ష్మారెడ్డి, ఉపాధ్యాయులు పోచయ్య, ఉమా, రాణి, రాధా, ప్రవీణ్, కుమార్, కమల, మోహన్, సంజీవన్, కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

మొయినాబాద్: ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా గురువారం మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో ఘనంగా వేడుకలు నిర్వహించారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పిల్లలే ఉపాధ్యాయులుగా వ్యవహరించి పాఠాలు బోధించారు. అనంతరం సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ఉపాధ్యాయులను సన్మానించారు. టీచర్లుగా వ్యవహరించి ప్రతిభ చాటిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

షాద్‌నగర్‌రూరల్: ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని ఎలికట్ట ప్రాథమికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు సక్కుబాయి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దాత అభినవ్ సహకారంతో విద్యార్థులకు టై, బెల్టులను అందజేశారు. అనంతరం ఉపాధ్యాయులను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రవీణ్‌కుమార్, అరుణ, కృష్ణమ్మ, మాలతి, స్వప్న, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



మొయినాబాద్‌రూరల్: ఎన్కెపల్లి పాఠశాలలో ఉపాధ్యాయులతో విద్యార్థులు



షాద్‌నగర్‌రూరల్: ఉపాధ్యాయ దినోత్సవంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు

# విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ



భూమిపూజ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే, నాయకులు

షాద్‌నగర్: పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం ఎదుట రాజాబహదూర్ వెంకట్రామిరెడ్డి విగ్రహ ఏర్పాటుకు గురువారం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఎలాంటి స్వార్థం లేకుండా ప్రజా సంక్షేమానికి పాటుపడిన మహోన్నతమైన వ్యక్తి రాజాబహదూర్ అన్నారు. నిజాం పాలనలో పేద విద్యార్థుల చదువు కోసం తన భూమిని రాజాబహదూర్ విరాళంగా ఇచ్చారన్నారు. కార్యక్రమంలో నాయకులు శ్యాంసుందర్‌రెడ్డి, తాండ్ర విశాల, శ్రావణ్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, వెంకట్రామిరెడ్డి, బాల్‌రాజ్‌గౌడ్, కొంకళ్ళ చెన్నయ్య, తిరుపతిరెడ్డి, చల్లా శ్రీకాంత్‌రెడ్డి, ముబారక్, పురుషోత్తంరెడ్డి, సురేశ్‌రెడ్డి, చంద్రశేఖర్, జమ్రుత్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

**లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ**

పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకం కింద మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కేశంపేట మండలానికి చెందిన పలువురికి చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ అజీంఅలీ, ఆర్‌ఐ నివేదిత, జెడ్పీటీసీ మాజీ సభ్యురాలు తాండ్ర విశాల, గూడ వీరేశం, సురేశ్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, గిరి యాదవ్, భాస్కర్, పెంటయ్య, దర్శన్, పర్వతాలు, పాండు, రాములు, ఆమేర్, లింగం యాదవ్, శ్రీనాథ్, జంగయ్య, మల్లయ్య, సల్మాన్ తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్‌పై అప్రమత్తత అవసరం



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ నరేందర్

**మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్**

షాద్‌నగర్: సీజనల్ వ్యాధుల పట్ల ప్రతిఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు వ్యాధులపై అవగాహన కల్పించాల్సిన బాధ్యత ఆరోగ్య సిబ్బందిపై ఉందని మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్ అన్నారు. గురువారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ వెంకన్న అధ్యక్షతన ఆరోగ్య సిబ్బందికి, ఆర్పీలకు, కార్యాలయ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన చైర్మన్ మాట్లాడుతూ.. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలందరినీ అధికారులు అప్రమత్తం చేయాల్సిన అవసరం ఉందన్నారు. డెంగీ, చికున్‌గున్యా, మలేరియా తదితర వ్యాధుల ప్రబలే అవకాశం ఉందన్నారు. జాగ్రత్తలు తీసుకుంటే వ్యాధుల బారినపడకుండా ఉంటారన్న విషయాలను ఆరోగ్య సిబ్బంది ప్రజలకు సూచించాలన్నారు. అదేవిధంగా పట్టణంలో ఎక్కడ చెత్త పడిన వెంటనే పారిశుద్ధ్య సిబ్బంది తొలగించాలని సూచించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. మున్సిపాలిటీ నుంచి ప్రతీ ఇంటికి చెత్త సేకరించేందుకు వాహనాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పారిశుద్ధ్య సిబ్బందికి తడి, పొడి చెత్తను వేరుచేసి ఇవ్వాలని సూచించారు. గుంతల్లో నీరు నిల్వకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. డ్రైనేజీలు ఎప్పటికప్పుడూ శుభ్రం చేయాలని సిబ్బందికి సూచించారు. సమావేశంలో హెల్త్ ఎడ్యుకేటర్ శ్రీనివాస్, సూపర్‌వైజర్ శ్రీరామ, ఏఎన్‌ఎంలు, ఆశవర్కర్లు పాల్గొన్నారు.

# మట్టి వినాయకులను పూజిద్దాం



మట్టి వినాయకులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే

**ఎమ్మెల్సీ నాగర్‌కుంట నవీన్‌కుమార్‌రెడ్డి**

కొందుర్గు: మట్టి వినాయకులను పూజిద్దాం, పర్యావరణాన్ని పరిరక్షిద్దామని ఎమ్మెల్సీ నాగర్‌కుంట నవీన్‌కుమార్‌రెడ్డి అన్నారు. జీఎం పటేల్ ఫిల్లింగ్ స్టేషన్ ఆధ్వర్యంలో గురువారం ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ చేతుల మీదుగా మట్టి వినాయకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్లాస్టర్ ఆఫ్ ప్యారీస్‌తో చేసిన వినాయకులను ప్రతిష్ఠించడంతో వాటిని నీటిలో నిమజ్జనం చేస్తే నీటి కాలుష్యంతోపాటు వాతావరణ కాలుష్యం ఏర్పడుతుందన్నారు. మట్టి వినాయకులతో ఎలాంటి ఇబ్బందులు ఉండవన్నారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ రాజేశ్‌పటేల్, నాయకులు రామకృష్ణ, ప్రేమ్‌కుమార్, హన్మంత్‌రెడ్డి, సత్యప్రమోద్‌రావు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ఎంఈఓ శంకర్‌రాథోడ్, తదితరులు

షాబాద్: జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు అందుకున్న 7 మంది ఉత్తమ ఉపాధ్యాయులు నగరంలోని జిల్లా పరిషత్ కార్యాలయంలో అవార్డులు అందుకున్నట్లు షాబాద్ ఎంఈఓ శంకర్‌రాథోడ్ పేర్కొన్నారు. గురువారం షాబాద్ మండలంలోని 7 మంది ఉత్తమ ఉపాధ్యాయులను ఆయన ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా నగరంలోని జిల్లా పరిషత్ కార్యాలయంలో మండలానికి చెందిన ఉత్తమ ఉపాధ్యాయులు లక్ష్మణ్, జయరాజ్, పోర్లిస్, సింహాద్రినాయుడు, అంజయ్య, అశోక్, స్వప్న కలెక్టర్, డీఈఓ చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు అందుకున్నారని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అవార్డులు రావడం తమకు ఎంతో సంతోషంగా ఉందని, తమపై మరింత బాధ్యత పెంచాయని తెలిపారు. కార్యక్రమంలో పీఆర్టీయూ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డేవిడ్‌రెడ్డి, కృష్ణ, ఎల్.నర్సింలు, అనంద్, తదితరులు ఉన్నారు.

# అర్హులందరికీ రుణమాఫీ అందుతుంది

**ఏడీఏ రాజారత్నం**



కొందుర్గు: మాట్లాడుతున్న ఏడీఏ రాజారత్నం

కొందుర్గు: అర్హులందరికీ రుణమాఫీ అందుతుందని ఏడీఏ రాజారత్నం సూచించారు. రుణమాఫీపై కుటుంబ నిర్ధారణ అవగాహన సదస్సు నిర్వహణలో భాగంగా గురువారం జిల్లేడ్ చౌదరిగూడ మండలం తుమ్మలపల్లి, జిల్లేడ్, చౌదరిగూడ, తూంపల్లి గ్రామాల్లో పర్యటించి రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సాంకేతిక కారణాలతో కొందరు రైతులకు, రేషన్‌కార్డు లేక కుటుంబ నిర్ధారణ కాకపోవడంతో మరికొందరు రైతులకు రుణమాఫీ అందలేదని, ఇందు కోసం అధికారులు గ్రామాల్లో పర్యటిస్తున్నారని, వారికి పూర్తి వివరాలు అందజేసి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఏఓ రాజేందర్‌రెడ్డి, ఏఈఓ గౌరిప్రియ, రైతులు పాల్గొన్నారు.

**దరఖాస్తులు అందజేయాలి**

మొయినాబాద్‌రూరల్: రుణమాఫీ కాని వారి ప్రతి ఒక్కరిది రైతు కుటుంబ నిర్ధారణ నిర్వహిస్తున్నామని మండల వ్యవసాయ అధికారి అనురాధ పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని అమ్డాపూర్ గ్రామ పంచాయతీ ఆవరణలో ఆధార్ కార్డు అనుసంధాన లింక్‌ను ఆమె నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మండలంలో 598 మంది కుటుంబ నిర్ధారణ చేయాల్సి ఉందని తెలిపారు. అందులో భాగంగా గ్రామాల్లో తిరుగుతూ 18 సంవత్సరాలు పైబడిన ప్రతి ఒక్కరూ వారందరి కుటుంబ నిర్ధారణ చేస్తున్నామన్నారు. వివిధ ప్రాంతాల్లో ఉన్న కుటుంబాలకు ఫోన్ ద్వారా సమాచారం అందించి వివరాలు సేకరిస్తున్నామన్నారు. ఇందుకుగాను మండలంలో వ్యవసాయశాఖ ద్వారా రెండు క్లస్టర్లు ఉన్నాయని సమస్యలు ఉన్న వారికి తెలియజేయాలని కోరారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు సునీల్, కుమార్, మాజీ సర్పంచ్ నర్సింహారెడ్డి, నాయకులు సైపాల్‌రెడ్డి, మైపాల్‌రెడ్డి, రఘురామ్‌రెడ్డి, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

### మాజీ ఎంపీటీసీ సహకారంతో వలంటీర్ నియామకం

కొందుర్గు: జిల్లేడ్ చౌదరిగూడ మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్‌రెడ్డి సహకారంతో చేగిరెడ్డి ఘనాపూర్ ప్రాథమిక పాఠశాలకు వలంటీర్‌ను నియమించారు. గ్రామానికి చెందిన అనూషను నెలకు రూ.2వేల వేతనం ఇస్తానని హామీ ఇచ్చి వలంటీర్‌గా నియమించారు. ఈ సందర్భంగా ఆయనను గ్రామస్తులు అభినందించారు.

### ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి



మాట్లాడుతున్న సీఐ సత్యనారాయణ

కొందుర్గు: వినాయక ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలని షాద్‌నగర్‌రూరల్ సీఐ సత్యనారాయణ సూచించారు. వినాయక నవరాత్రులను పురస్కరించుకొని కొందుర్గు, జిల్లేడ్ చౌదరిగూడ మండల వాసులకు కొందుర్గులో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. వినాయక మండపాలకు విధిగా అనుమతులు తీసుకోవాలని సూచించారు. సమయం ప్రకారమే మైక్ పెట్టుకోవాలని, డీజేలకు అనుమతులు లేదని తెలిపారు. నిమజ్జనం వివరా లు ముందుగానే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, భక్తి భావంతో ఎలాంటి అవాంఛనీయ సంఘ టనలకు చోటులేకుండా ఉత్సవాలను నిర్వహి ంచుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఎస్సై లు కృష్ణయ్య, విజయ్, పోలీసులు పాల్గొన్నారు.

### భూగర్భజలాలు పైపైకి..



కమ్మెటలో బోరుబావిలో నుంచి పైకి వస్తున్న నీళ్లు

చేవెళ్ల: ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలతో వాగులు, వంకలు పొంగిపొర్లుతుండటంతో పాటు భూగర్భజలాలు పైకి వచ్చాయి. మండలంలోని కమ్మెట గ్రామానికి చెందిన గోపాల్‌గౌడ్ అనే రైతు పొలంలో ఉన్న బోరుబావిలో గురువారం బోరుమోటార్ ఆన్ చేయకుండానే నీళ్లు బోరుబావిలో నుంచి బయటకు వస్తూ కనిపించాయి. దీంతో రైతు ఆశ్చర్యపోయి తోటి రైతులకు చెప్పటంతో వారంతా వచ్చి పరిశీలించారు. వర్షాలకు భూమిలో నీరు ఎక్కువై ఇలా పైకి వస్తున్నాయన్నారు. భారీగా కురుస్తున్న వర్షాలకారణంగా భూగర్భజలాలు పెరగడంతో మోటార్ ఆన్ చేయకుండానే నీళ్లు ఇలా పైకి వస్తుండటంతో ప్రజలంతా ఆశ్చర్యంగా చూశారు.

# తుఫాన్ బాధితులను ఆదుకోవాలి

**ఆర్డీఓకు వ్యవసాయ కార్మిక సంఘం నాయకుల వినతి**



ఆర్డీఓకు వినతిపత్రం అందజేస్తున్న వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు

షాద్‌నగర్‌రూరల్: ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలకు ఇళ్లు కూలిపోయి, పంటలు నష్టపోయిన బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్దుల జంగయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో ఆర్డీఓ వెంకటమాధవరావుకు నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బుద్దుల జంగయ్య మాట్లాడుతూ.. వర్షాలకు ఇళ్లు కూలిపోయి నిరాశ్రయులైన వారందరికీ ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. వర్షాలకు రోడ్లు తెగిపోయాయని, మట్టి రోడ్లు బురదమయంగా మారి గుంతలు పడి ప్రయాణించేందుకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. రహదారులకు వెంటనే మరమ్మతులు చేపట్టి ప్రమాదాలు జరగకుండా చూడాలన్నారు. చెరువులు, కుంటలు, వాగులు ఉప్పొంగి వ్యవసాయ పొలాలు కోతకు గురికావడంతో తీవ్రమైన పంట నష్టం జరిగిందని, పంటలు నష్టపోయిన రైతులను గుర్తించి ఎకరాకు రూ.50వేలు నష్ట పరిహారం చెల్లించాలన్నారు. పెండింగ్‌లో ఉన్న ఉపాధి కూలీల వేసవి అలవెన్సులను వెంటనే చెల్లించాలన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కృష్ణ, జిల్లా కార్యవర్గ సభ్యుడు రాజునాయక్, వెంకటేశ్, సురేశ్, గోపాల్‌నాయక్ తదితరులు ఉన్నారు.

# పోషకాహారంతోనే సరైన ఎదుగుదల



ప్రతిజ్ఞ చేస్తున్న అంగన్‌వాడీలు

**తహసీల్దార్ కృష్ణయ్య**

చేవెళ్ల: చిన్న వయస్సులోనే పిల్లలకు మంచి పోషకాహారం అందిస్తేనే సరైన ఎదుగుదల ఉంటుందని చేవెళ్ల తహసీల్దార్ కృష్ణయ్య అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరంలో గురువారం చేవెళ్ల ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో జాతీయ పోషణ మాసం కార్యక్రమం నిర్వహించి అంగన్‌వాడీ టీచర్లకు, ఆయాలకు పోషకాహారంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో తహసీల్దార్‌తో పాటు ఎంపీడీఓ హిమబిందు, ఎంఈఓ అక్బర్‌లు పాల్గొని పోషకాహారం గురించి వివరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్‌వాడీల ద్వారా పిల్లల కోసం ప్రత్యేకంగా అందిస్తున్న పౌష్టికాహారం ప్రతీ ఒక్కరికి అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అంగన్‌వాడీలకు వచ్చే పిల్లల్లో లోప పోషణ ఉన్న పిల్లలను గుర్తించి వారికి సరైన వైద్యపరీక్షలు నిర్వహించాలన్నారు. ముఖ్యంగా పిల్లల్లో వయస్సుకు తగిన బరువు, ఎత్తులు ఉండకపోవటం లాంటివి గుర్తించి, వారిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఆయా అంగన్‌వాడీల పరిధిలోని పిల్లలను అంగన్‌వాడీ టీచర్లు ఎప్పటికప్పుడూ పరిశీలించి గురించాల్సి ఉంటుందన్నారు. కార్యక్రమంలో సీడీపీఓ, సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ టీచర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# సభ్యత్వ నమోదులో రికార్డు సృష్టించాలి

**బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బాబయ్య**



కార్యకర్తలతో మాట్లాడుతున్న బాబయ్య

కేశంపేట: గ్రామాల్లో బీజేపీకి ఆదరణను నమోదు రూపంలో కొనసాగించి, రికార్డుస్థాయిలో సభ్యత్వ నమోదు చేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అందె బాబయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలోని బీఎస్‌వై గార్డెన్‌లో మండల అధ్యక్షుడు రొల్లు రఘురాంగౌడ్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదుపై కార్యకర్తలకు అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాబయ్య పాల్గొని కార్యకర్తలకు సభ్యత్వ నమోదుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. దేశంలో పీఎం మోదీ అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పనులను ప్రజలకు వివరించి, సభ్యత్వ నమోదు తీసుకోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు గ్రామాల్లో ప్రతి ఇంటికి అందుతున్నాయన్నారు. కార్యకర్తలు ఇంటింటికి వెళ్లాలని సూచించారు. ప్రజలు స్వచ్ఛందంగా సభ్యత్వం తీసుకునేందుకు ముందుకు వస్తున్నారన్నారు. కార్యక్రమంలో మోటే శ్రీనివాసులు, ఉదయ్‌కుమార్, కర్రేడ్ల నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.